గ్రామ దేవతలకు బోనాలు

శ్రావణమాసం ఆదివారం సందర్భంగా వాడ వాడలా ముత్యాలమ్మకు, కోట మైసమ్మ, గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. దీంతో గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు అమ్మవార్లకు పలు రకాల పిండి వంటలు వండి నైవేద్యంగా సమర్పించారు. చీర సారెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అందరినీ చల్లగా కాపాడాలంటూ గ్రామ దేవతలను కోరుతూ పూజలు చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

– సాక్షి నెట్‌వర్క్


ఎర్రుపాలెం: జమలాపురంలో ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు


సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేటలో ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు


బోనకల్: ఆళ్లపాడులో..


చింతకాని: బస్వాపురంలో గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లిస్తున్న మహిళలు


తల్లాడలో..


కారేపల్లి: విశ్వనాథపల్లిలో..


సత్తుపల్లిరూరల్: గంగారం గట్టుబజార్ కాలనీలో..


కల్లూరు: ఖాన్‌ఖాన్‌పేట వద్ద..


కల్లూరురూరల్: పెద్దకోరుకొండిలో..

కూపన్ల పేరుతో దందా..


ఆదివారం తెల్లవారుజామున కమలాపురం నుంచి ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

అడ్డుకట్టపడని ఇసుక అక్రమ రవాణా

- రాత్రి, తెల్లవారు జామునే అధిక తోలకాలు
- నిల్వ ఉంచి.. అధిక ధరలకు విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

ముదిగొండ: మండలంలో పెద్దమండవ, గంధసిరి మున్నేరుల నుంచి ఇసుకను తోడేస్తున్నారు. వర్షాకాలం రాక ముందు ఇళ్లల్లో, ఖాళీ ప్రదేశాల్లో అక్రమంగా నిల్వ ఉంచి తమకు అనుకూలంగా ఉన్న దారులు ఎంచుకుని యథేచ్ఛగా తరలిస్తున్నారు. పట్టుపడినవారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా అక్రమ రవాణాకు మాత్రం అడ్డుకట్ట పడటంలేదు.

పక్కా సమాచారంతో..

అయితే.. ఇసుకను తరలిస్తున్న సమయంలో కొందరు పోలీసులు ఎటు బయలుదేరేది పక్కా సమాచారాన్ని కొందరు ఎస్కార్టులు అక్రమార్కులకు చేరవేయడంతో ఎక్కడి బండ్లు అక్కడే నిలుపుతున్నారు. పగలు లోడింగ్‌లు, రాత్రిళ్లు, తెల్లవారు జామున అక్రమ రవాణా జరుపుతుంటారు. రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులు నామమాత్రపు దాడులు నిర్వహించి వదిలేస్తున్నారని సమచారం.

మితిమీరిన వేగం..

కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు పెద్దపెద్ద స్పీకర్లు పెట్టుకొని, మితిమీరిన వేగంతో పలు గ్రామాల మీదుగా వెళ్తుండడంతో కంటిమీద కునుకు ఉండడం లేదని ప్రజలు ఆవేదను వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సెల్‌ఫోన్లు మాట్లాడుతూమరీ డ్రైవింగ్ చేస్తుండడంతో ఎప్పుడు ఎం జరుగుతుందోనని పలువురు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.

సమన్వయ లోపంతోనే..

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అందిచే కూపన్లలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖాల అధికారుల సమన్వయ లోపంతో అక్రమార్కులకు ఆసరాగా మారింది. కూపన్ల పేరుతో రోజుకు సుమారు 50నుంచి 80 ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. ఆ ఇసుకను ప్రదేశాల్లో, ఇళ్లల్లో నిల్వ ఉంచి బయట నిర్మాణాలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇకనైనా ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఆదివారం కూడా ఇసుకకు ఇందిరమ్మ ఇళ్లకు కూపన్లు ఇచ్చారా, లేదా అని వివరణ కోసం ఫోన్లో సంప్రదించగా.. అందుబాటులోకి రాలేదు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

వైరారూరల్: మండలంలోని సిరిపురం గ్రీన్‌ఫీల్డ్ హైవే సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్న 13మందిని వైరా పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పుష్పాల రామారావు సిబ్బందితో వెళ్ల దాడులు నిర్వహించి సిరిపురం, స్టేజీ పినపాక గ్రామాలకు చెందిన 13మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4,250 నగదు, ఐదు ద్విచక్రవాహనాలు, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోత్ పంత్ నాయక్ మాట్లాడుతూ.. ఎస్టీలకు సంబధించి బ్యాక్‌లాగ్ పోస్టులను విడుదల చేయాలని, ఐటీడీఏ ద్వారా గిరిజనులకు సబ్సిడీ రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, నాగేశ్వరరావు, కృష్ణ, సైదులు, బుజ్జి, రాములు, మహిళా కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

కొణిజర్ల: రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయాలకు అతీతంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని టీజేఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ వర్ధబోయిన బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అధికారులే పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో..

బోనకల్: బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని సీపీఎం రాజకీయ విద్యా విభాగం జిల్లా నాయకుడు పల్లా కొండలరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బోస్ సెంటర్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మహిళా సంఘం మండల కార్యదర్శి సునీత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ముదిగొండ: మండలంలోని యడవల్లిలో ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాలయ నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరతిగతిన పూర్తి చేయాలని సూచించారు. పూర్తి చేసిన వెంటనే బిల్లులు జమచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మధిర నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మగుడి నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న గ్రామస్తులు

కారేపల్లి: మండలంలోని లింగం బంజర గ్రామంలో గంగమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆదివారం శంకుస్థాపన చేశారు. పురోహితుడు గోదావరి ఈశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో గ్రామ సమీపంలోని తుమ్మలకుంట చెరువు ఒడ్డులో మంత్రోచ్చరణ నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో స్థలదాత రేళ్ల సత్యనారాయణ, గుడి నిర్మాణ కమిటీ చైర్మన్ పురం అంజయ్య యాదవ్, కమిటీ సభ్యులు బడుగుల శ్రీను, పురం రామరాజు, బడుగుల చిన్నలింగయ్య, భాష్యం కృష్ణ, భాష్యం రామారావు, మొగిలిచర్ల రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి


తల్లాడ/కొణిజర్ల: ఈనెల జూన్ 5 లోపు పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా కోసం ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏఓలు ఎండి.తాజుద్దీన్, డి.బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్లలోపు వారు దరకాస్తు చేసుకోవాడానికి అర్హులన్నారు. పుట్టిన తేదీని ఆధార్ కార్డు ప్రామాణికంగానే తీసుకుంటారని తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్‌లతో ఆయా ఏఈఓలకు సమర్పించాలని కోరారు.

పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


ఎమ్మెల్యే రాగమయి దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో కార్తికేయ పెట్రోల్‌బంక్‌ను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులు గుండు ఉమామహేశ్వరరావు, పసుపమర్తి శ్రీనివాసరావు, గుండి శశాంక్, పుల్లారావులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, వందనపు సత్యనారాయణ, వనమా గాంధీ, కొణిజర్ల సత్యనారాయణ, గుండు ప్రసాద్, కృష్ణారావు, గుండు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి


మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం బేతుపల్లి 131 సర్వే నంబర్‌లోని 3,500 ఎకరాల ఆక్రమణకు గురవుతుందని దీనిపై విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్సీ, పార్టీ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు తెలిపారు. బీజేపీ బృందం ఆదివారం సర్వే నంబర్ 131 ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ.. కబ్జా, అక్రమాలకు పాల్పడుతున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, శ్రీనివాసరావు, శివకృష్ణ, విజయ్, సుదర్శన్ మిశ్రా, నరేష్, ప్రసాద్, రాంబాబు, సాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ


నోట్ పుస్తకాలు అందిస్తున్న సంస్థ నిర్వాహకులు

ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెం బీసీ కాలనీలో ఆదివారం కైండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు పేద, అనాథ విద్యార్థులకు నోట్ పుస్తకాలను, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ గౌరవఅధ్యక్షుడు మున్నంగి శారద మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని రాణించాలన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కృష్ణారెడ్డి, జయమ్మ, బాబురావు, గ్రామస్తులు తదితరులున్నారు.

ఆర్యవైశ్యుల మద్దతుతోనే విజయం

సత్తుపల్లిటౌన్: అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులను కలుపుకుపోవాలని అప్పుడే రాజకీయాల్లో విజయం సాధించవచ్చని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు కోరారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన ఆర్యవైశ్య సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్, గంగిశెట్టి జగదీష్, సిహెచ్ లక్ష్మివెంకటనర్సింహారావు, గోపాలరావు, రామకృష్ణారావు, ప్రసాద్, వాసు, అంకమరాజు, శివకుమార్, ఆదినారాయణ, రమేష్, కోటేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాన్ని పూర్తిచేయాలి

సత్తుపల్లిరూరల్: మండలంలోని సిద్ధారం గ్రామంలో దళితవాడలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనాన్ని పూర్తిచేయాలని కోరుతూ.. సీపీఎం నాయకులు ఆ భవనం ఎదుట ఆదివారం ఆందోళన నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం మొదలు పెట్టిన ఈ భవనం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయాలని, లేకుంటే స్థానిక ఎన్నికల్లో పరాభావం తప్పదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ హితవు పలికారు. కార్యక్రమంలో రేగుల చిన్న గంగులు, రేసు చెన్నయ్య, వెలగం రాముడు, కృష్ణ, కోటాచారి, బల్లా వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలను నిర్వహించాలి

ఏన్కూరు: బంజరా సోదరి, సోదరులందరు తీజ్ ఉత్సవాలు నిర్వహించాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ కోరారు. మండల పరిధిలోని రాంనగర్‌తండాలో ఆదివారం తీజ్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్‌నాయక్‌ను, సేవాలాల్ ఉద్యోగసేన రాష్ట్ర అధ్యక్షుడు బాబులాల్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తరుణ్‌నాయక్, చందు నాయక్, నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

పరామర్శ..

వైరా: వైరా పట్టణంలో ఆదివారం పలు కుటుంబాల వారిని బీఆర్‌ఎస్ నాయకురాలు, మాజీ ఎమెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి మంజుల పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు రోడ్డు ప్రమాదానికి గురై గాయపడటంతో వైరా గంధం టవర్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. దిద్దుపూడికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మోటపోతుల సురేష్‌ను పరామర్శించారు. ఆమె వెంట పార్టీ కార్యకర్తలు శ్రీలత, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

శివశంకర్ జయంతి

ఏన్కూరు: మండల కేంద్రంలో సాయితాగూర్ కల్యాణ మండపంలో బీసీల ఔన్నత్యాన్ని పెంచిన శివశంర్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు ఆవుల నర్సయ్య, నాగేశ్వరావు, ఆది నర్సింహారావు, గిద్దగిరి సత్యనారాయణ, ముదిగొండ నాగేశ్వరావు, పొట్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

కారేపల్లి: మండలంలోని పేరుపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పర్సా సత్యసాయి (58) కేన్సర్‌తో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో శనివారం రాత్రి మృతి చెందారు. ఖమ్మంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న సత్యసాయి గత ఏడాది అస్వస్థతకు గురికావటంతో.. విధులకు సెలవు పెట్టి చికిత్స పొందుతూ.. సత్యసాయి మృతి చెందారు. కాగా, మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నివాళి..

చింతకాని: మండలంలోని కొదుమూరు గ్రామంలో సీపీఐ నాయకుడు నారపోగు తిరుమలరావు(37) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందరావు, రవీంద్రబాబు, రవి, జిల్లా సమితి సభ్యులు మహేష్, నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 మధిర ఎస్.కె. సైదులు - 90524 34278
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్ జయరాజు - 96528 68642